ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి,ఆగస్టు12: ధర్మపురి క్షేత్రంలో సోమవారం భక్తుల రద్దీ కనిపించింది. శ్రావణమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులు మొదట గోదావరి నదిలో స్నానాలాచరించి సంకల్పాది పూజలు జ రిపించుకున్నారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు.

రూ.6.80 లక్షల విరాళం

పెగడపల్లి, ఆగష్టు 12: పెగడపల్లి స్వయంభూ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయం ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణానికి రిటైర్డ్ ఎస్ఐ మూల వెంకటరెడ్డి సోమవారం రూ.6.80 లక్షల విరాళాన్ని ఆలయ కమి టీ సభ్యులకు అందజేశారు. ఈ నిధులతో వెంటనే రేకుల షెడ్డు నిర్మాణ పనులను దాత వెంకటరెడ్డిచే ఆలయ కమిటీ అధ్యక్షుడు ఒరుగల శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రాంచంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించగా, ఇదే గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ కాటం రామకృష్ణారెడ్డి–లతాశ్రీ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, పార్థసారథి, శేఖర్‌గౌడ్, గోపికృష్ణ, శ్రీనివాస్, దామోదర్ రావు, మొండయ్య ఉన్నారు.

మొబైల్ ఫోన్ల అప్పగింత

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 12 : మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సులభంగా రికవరీ చేయవచ్చని ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసిన 43 మొబైల్ ఫోన్లను జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్‌లో ఎస్పీ సోమవారం బాధ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ దొంగతనానికి గురైనా, మరిచిపోయినా వెంటనే వినియోగదారుడు సీఈఐఆర్(www. cei r.gov.in)లో వివరాలు నమోదు చేసి సమీప ఠాణాల్లో సమాచారమివ్వాలన్నారు. కాగా ఫోన్లను రికవరీ చేసిన ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రహీం ఖాన్, సీఈఐఆర్ టీం ఆర్ఎస్సై కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుళ్లు మల్లేశం, అజర్, యాకుబ్‌ను అభినందించారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం చేపట్టిన గ్రీవెన్స్ డేలో 11 మంది ఎస్పీకి ఫిర్యాదులు అందజేశారు. పరిశీలించి పరిష్కరిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
సంపాదించుకోవచ్చు
★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311344
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ రాంబాబు
- ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని సూచన

ప్రజావాణిలో దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

జగిత్యాల, ఆగస్టు 12: కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. 91 అర్జీలు రాగా ప్రాధాన్యాత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పీ రాంబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు, కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆరిపోలు మధుసూదన్, ఆనంద్‌కుమార్, కలెక్టరేట్ ఏఓ హన్మంతరావు, డీపీఓ రఘు వరుణ్, సీపీవో, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధనపై దృష్టిపెట్టాలి

- డీఈవో జనార్దన్‌రావు
- కొడిమ్యాల మండలం పూడూరు జడ్పీ స్కూల్ సందర్శన

డీఈవో జనార్దన్‌రావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

జగిత్యాల టౌన్/కొడిమ్యాల ఆగస్టు 12 : ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనపై దృష్టిపెట్టాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సూచించారు. కొడిమ్యాల మండలం పూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల రిజిసర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు భాషలో పట్టు లేకుంటే మిగతా సబ్జెక్టులు అర్థం కావన్నారు. దీనిపై ఉపాధ్యాయులు దృష్టిపెట్టి విద్యార్థులను భాషపై పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని నిర్దేశించారు. ఇందుకు గాను 30 రోజుల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. సీఆర్పీలు ప్రతిరోజు ఒక పాఠశాలను ఉదయం 8.55 గంటల్లోగా చేరుకొని ఉపాధ్యాయుల హాజరును 9 గంటల వరకు ఎంఈవో, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు తెలుపుతూ వారి ద్వారా జిల్లా విద్యాధికారికి తెలియజేయాలన్నారు. పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రాజు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

- ఇండ్ల స్థలాలు ఇవ్వాలి
- ఐజేయూ నేషనల్ కౌన్సిల్ మెంబర్ సురేంద్రకుమార్

దీక్షా శిబిరంలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

జగిత్యాల, ఆగస్టు 12 : జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు జే సురేంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష సోమవారం పదో రోజుకు చేరుకున్నది. దీక్షా శిబిరాన్ని సందర్శించి సురేంద్రకుమార్ మాట్లాడారు. జర్నలిస్టులను చిన్న చూపు చూస్తే సహించేది లేదన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మోకాళ్లపై కూర్చుని, చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలిపారు.

రైతు సంఘం మద్దతు..

జర్నలిస్టులకు మద్దతిస్తున్నామని జిల్లా రైతు సంఘం నాయకులు ప్రకటించారు. జర్నలిస్టులకు న్యాయం జరగకపోతే రైతు సంఘం పక్షాన పోరాటం చేస్తామన్నారు. నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, అయిల్నేని సాగర్‌రావు, భూంరెడ్డి, శ్యాం రాజిరెడ్డి, మల్లయ్య, మోహన్‌రెడ్డి, రాజయ్య, గంగారెడ్డి, సురేందర్ రెడ్డి, గోపాలరావు, మల్యాల, పెగడపల్లి మండల ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస రెడ్డి సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. మహిళా మోర్చా నాయకురాలు ఎస్ భాగ్యలక్ష్మి, మమత, లక్ష్మి, కళావతి, పుష్ప, సోమలక్ష్మి, గోసేన అసోసియేషన్ యువత జిల్లా అధ్యక్షులు కట్ట శివకుమార్, జగిత్యాల ట్రస్మా నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, మనోహర్ రెడ్డి, రామారావు, శ్రీకాంత్‌లతోపాటు ట్రస్మా సంఘం నాయకులు, ఏఐఎస్ఎఫ్ కార్మిక సంఘం నాయకులు ఎండీ అక్రమ్, ముఖేష్, మహేశ్, పాత్రికేయులకు సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న వారిలో పన్నాల కమలాకర్‌రెడ్డి, అంజయ్య, సిరిసిల్ల వేణుగోపాల్, మిర్యాల వంశీ కృష్ణారావు, కడార్ల రంజిత్, సంకోజీ లింగమూర్తి, ఇట్టే రాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రాజేందర్, మజీ వైస్ చైర్మన్ మన్సూర్, జగిత్యాల క్లబ్ కార్యదర్శి పుప్పాల అశోక్ కుమార్ దీక్షలో పాల్గొన్న పాత్రికేయులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు ఉన్నారు.

భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయండి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు నేతల వినతి

సంజయ్‌కు వినతిపత్రం ఇస్తున్న నేతలు

మల్యాల, ఆగస్టు12: మండలంలోని బల్వంతాపూర్‌లో గ్రామ పంచాయతీ , మహిళ సంఘం భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని సోమవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు మాజీ ఎంపీటీసీ సంఘవి రవి వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, బొడిగె సురేశ్, పిల్లి రాజశేఖర్, కటకం హర్షవర్ధన్ పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

కొడిమ్యాల, ఆగస్టు 12: మండలంలోని అప్పారావుపేటకు చెందిన రాచకొండ హన్మంతరావు ఇటీవలే మరణించగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు మార్ ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, బీజేపీ మండలాధ్యక్షుడు రేకులపల్లి రవీందర్ రెడ్డి, నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి, వడ్లకొండ బుచ్చిరాములు, బండ నర్సింహారెడ్డి, డబ్బు గౌతంరెడ్డి, మొగిలి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అల్ఫోర్స్ 'రెడ్‌ఫెస్ట్-2024'

వేడుకలను ప్రారంభిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ వీ నరేందర్‌రెడ్డి

జగిత్యాల, ఆగస్టు 12: జిల్లా కేంద్రంలోని శివ వీధిలోని అల్ఫోర్స్ స్కూల్‌లో రెడ్‌ఫెస్ట్–2024 ఫ్రూట్ ఫెస్టివల్‌ను విద్యా సంస్థల అధినేత డావీ నరేందరరెడ్డి సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పండ్ల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మల్యాల, ఆగస్టు 12: మండలంలోని కొండగట్టు దిగువన ఓ రూములో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు మల్యాల ఎస్ఐ నరేశ్ సిబ్బందితో కలసి దాడి చేయగా ఏడుగురు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి రూ. 44.060 స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. పట్టుబడ్డ వారిలో కొడిమ్యాలకు చెందిన ఇద్దరు, మేడిపల్లికి చెందిన ఇద్దరు, జగిత్యాలకు చెందిన ఒకరు, కోరుట్లకు చెందిన ఒకరు, కొండగట్టుకుకు చెందిన ఇద్దరు ఉన్నారు.

లైంగిక దాడి కేసులో మూడేండ్ల జైలు శిక్ష

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 12: ఇంట్లోకి చొరబడి ఓ బాలికపై లైంగిన దాడి చేసిన నేరంలో దోషికి మూడేండ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జగిత్యాల ఫాస్ట్ ట్రాక్ కోర్టు జడ్జి నీలిమ సోమవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్ వివరాల ప్రకారం.. వెల్గటూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 సంవత్సరాల బాలిక బాసర ట్రిపుల్ ఐటీలో మొదటి సంవత్సరం చుదువుతున్నది. 2020 లో కరోనా సమయంలో ఇంటికి వచ్చింది. 2020, జూన్ 6న ఉదయం బాలిక తల్లితండ్రులు ఉపాధి పనులకు వెల్లగా, బాలికతో పాటు ఆమె 12 సంవత్సరాల తమ్ముడు, బంధువుల అబ్బాయి ఇంట్లోనే ఉన్నారు. ఈ క్రమంలో వంట చేసేందుకని బాలిక వంటగదిలోకి వెళ్లగా, అదే గ్రామానికి చెందిన సాయిని గంగన్న చొరబడి ఆమెపై లైంగికదాడికి యత్నించాడు. బాలిక కేకలు వేయడంతో ఇంట్లో ఉన్న తమ్ముడు, బంధువుల అబ్బాయి వంటగదిలోకి రావడంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెల్గటూర్ పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి విచారణ జరిపారు. సాక్ష్యాలు సేకరించిన పోలీసులు సాక్షలను కోర్టులో ప్రవేశపెట్టగా, కేసు వాదించిన పీపీ మల్లికార్జున్ నే రాన్ని రుజువు చేయడంతో నేరస్తుడు సాయిని గంగన్నకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

ఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభ

మేడిపల్లి, ఆగస్టు 12 : మేడిపల్లి పీఎన్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం ఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభ నిర్వహించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి అంబేద్కర్ సంఘ సభ్యులు ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం భీమారం మండలాధ్యక్షుడు బంగారు దీపక్, ఎమ్మార్పీఎస్ మేడిపల్లి, భీమారం మండలాధ్యక్షులు డప్పు ప్రేమ్ సాగర్, చిలివేరి వెంకటేష్, ప్రధానకార్యదర్శి కుమారస్వామి, నాయకులు శంకర్, శశికుమార్, గంగాధర్, హరీష్, రాజేష్, అంజి, మురళి, గోపి, గణేష్, హనుమంతు, రమేశ్, చిరంజీవి, అరవింద్, పెద్ద సాయాబు, సాగర్, శేఖర్, నర్సయ్య, విజయ, రాజేందర్, నారాయణ ఉన్నారు.

నేడు జగిత్యాల జిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 12: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించనున్నారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించనున్నారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒక ప్రకటనలో తెలిపారు. పక్షం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థుల మృతి, నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలతో ఉపముఖ్యమంత్రి మంగళవారం ఉదయం 11 గంటలకు గురుకులాన్ని పరిశీలించనున్నారు. ఆయన పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.

కోరుట్ల: పోస్ట్ కార్డులను చూపుతున్న అరుణోదయ కళాశాల విద్యార్థులు

స్కాలర్‌షిప్స్ కోసం పోరుబాట

- జగిత్యాలలో విద్యార్థుల ర్యాలీ
- కోరుట్లలో సీఎం రేవంత్‌కు పోస్ట్‌కార్డుల ద్వారా వినతి

జగిత్యాలలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

జగిత్యాల/ కోరుట్ల ఆగస్టు 12: పెండింగ్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు పోరుబాట పట్టారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగారు. సోమవారం జగిత్యాలలో రామకృష్ణ, నలంద కాలేజీల డిగ్రీ విద్యార్థులు భారీ ర్యాలీ తీశారు. 'సీఎం సారు..మమ్మల్ని చదువులకు దూరం చేయద్దు..' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన మేం స్కాలర్‌షిప్‌లు రాక అనేక ఇక్కట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెన్నులు, బుక్కులు కూడా కొనలేని పరిస్థితి ఉన్నదని వాపోయారు. ప్రజావాణిలో విన్నవించినా, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోవడంలేదన్నారు. సీఎంను కలుద్దామన్నా కనీస స్పందనలేదని చెప్పారు. అలాగే కోరుట్లలోని అరుణోదయ డిగ్రీ కాలేజీ విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులు రాశారు. వీటిని ప్రదర్శిస్తూ సత్వరమే స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు. మూడేండ్లుగా ఉపకారవేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనకు గురయ్యారు.

డ్రగ్స్ వద్దు..ఉజ్వల భవిష్యత్ ముద్దు

- సారంగాపూర్, బీర్‌పూర్ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుతో ప్రతిజ్ఞ

సారంగాపూర్: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధ్యాపకులు

సారంగాపూర్, ఆగస్టు12: 'డ్రగ్స్‌కు బానిస కావద్దు..ఉజ్వల భవిష్యత్‌ను పణంగా పెట్టద్దు.. మహమ్మారిని తరిమేద్దాం..బంగారు భవితకు బాటలు వేసుకుందాం.' అంటూ సారంగాపూర్, బీర్‌పూర్ జూనియర్ కాలేజీల విద్యార్థులతో సోమవారం లెక్చరర్లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సారంగపూర్, బీర్‌పూర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు రమేశ్‌బాబు, రామకృష్ణ మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమాల్లో అధ్యాపకులు శ్రీధర్, రాజు, సౌజన్య, రాజేందర్, వెంకటేశ్వర్లు, సుజాత, సతీశ్, రాజ్‌కుమార్, రజిత, నాగేశ్వరి, లైబ్రేరియన్ గంగరాజు, జేఏలు రమణ, స్వప్న, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారి గంగాధర్ ఉన్నారు.

కథలాపూర్, ఆగస్టు 12: కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం 'మత్తు రహిత భారత్'ను నిర్మిద్దామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఇందులో ప్రిన్సిపాల్ నారాయణ, లెక్చరర్లు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, ఆగస్టు12: జగిత్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల విద్యార్థులతో సోమవారం జిల్లా సంక్షేమ అధికారి నరేశ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ రాంబాబు, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు. జగిత్యాల జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్య జిల్లా నోడల్ అధికారి కే వెంకటేశ్వర్లు నేతృత్వంలో సోమవారం హార్ట్ ఫుల్ నెస్ ఫౌండేషన్, రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్, హార్ట్‌ఫుల్ నెస్ ట్రైనర్ మంచాల కృష్ణ, సొసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి ఉన్నారు.

కొడిమ్యాల, ఆగస్టు 12: కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులతో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపకులు తిరుపతి, ప్ర మో ద్‌కుమార్, బాలకృష్ణారెడ్డి, జయశీల, నర్స య్య, అనిల్‌కుమార్, సుమన్, భాస్కర్ ఉన్నారు.

జగిత్యాల టౌన్, ఆగస్టు 12: జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉదయం తొమ్మిది గంటలకు డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములమవు తామని విద్యార్థులతో ప్రతిజ్ఞలు చేయించారు. కలెక్టర్ ఆఫీసులో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్‌రెడ్డి ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బీ నరేశ్, సీనియర్ అసిస్టెంట్ చంద్రమోహన్, బాలల సంరక్షణ అధికారి హరీష్, ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి కొండయ్య, పరిరక్షణ అధికారులు సురేష్, కరుణశ్రీ, ఇతర జిల్లా బాలల రక్షణ యూనిట్ సభ్యులు, జిల్లా మహిళా శక్తి కేంద్ర కో–ఆర్డినేటర్ అశ్విని, సఖి అడ్మిన్ మనీల, చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ శ్రావణ్ ఉన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఎన్ఎస్వీ డిగ్రీ కాలేజీల అంతర్జాతీయ యువజన ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కావద్దని ఉద్బోధించారు. ప్రిన్సిపాల్ మునీం దర్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వృద్ధురాలికి పరీక్షలు చేస్తున్న జైపాల్‌రెడ్డి

సారంగాపూర్, ఆగస్టు12: ప్రజలు సీజనల్ వ్యాధులవ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగామ్ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని పోతారం పంచాయతీ పరిధిలోని గణేశ్‌పల్లిలో ఐదేళ్ల చిన్నారి డెంగ్యూ బారిన పడడంతో బాధితురాలి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కాలనీ వాసులుకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. జర సర్వే చేపట్టి వివరాలు నమోదు చేసుకున్నారు. మండల వైద్యాధికారి శివకుమారి, సీహెచ్‌వో కుద్దుస్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటిలింగాలలో శ్రావణ సందడి..

కోటిలింగాల వద్ద గోదావరిలో స్నానాలాచరిస్తున్న భక్తులు

వెల్గటూర్,ఆగస్టు12: కోటిలింగాలలో శ్రావణ సోమవారం భక్తుల సందడి నెలకొన్నది. ఉమ్మడి జిల్లాలలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని మొదట గోదావరి నదిలో స్నానాలాచరించారు. అనంతరం గోదావరి తీరానగల కోటేశ్వరస్వామి వారి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

రక్తదానం

మేడిపల్లి, ఆగస్టు 12 : జగిత్యాలలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సాంబయ్యకు సోమవారం భీమారానికి చెందిన కనక రాజశేఖర్ రక్త దానం చేశాడు. ఆయన్ను బక్కారి ఫౌండేషన్ చైర్మన్ నరేశ్ అభినందించాడు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

కొడిమ్యాల, ఆగస్టు 12: అప్పారావుపేటలో అక్రమ లే అవుట్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారని సోమవారం కలెక్టర్‌కు గ్రామానికి చెందిన పండుగ పవన్ ఫిర్యాదు చేశాడు. గ్రామంలోని 397/ఈ లో 3 ఎకరాలు, 463/ఏలో 3 ఎకరాల స్థలాల్లో లే అవుట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ఆగస్టు 12: పోరుమల్ల గ్రామానికి చెందిన కట్కం రాజేశం, చిట్యాల తుక్కారాం, బడే గంగాధర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా సోమవారం స్థానిక నాయకులు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాదం వినోద్, ప్రణయ్, మజీద్, సూర్యం, జగత్‌రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేడిపల్లి, ఆగస్టు 12 : మేడిపల్లికి చెందిన భూమాల్ల మల్లేశ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ రూ 40 వేలు మంజూరయ్